యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu     www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA.     Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10   సంచిక : 24
ఎడిటర్ : వై.కనకరాజు
2016 ఆగస్టు 1-15
పేజీలు : 8

PUBLISHED FROM VISAKHAPATNAM     CHRISTAVANAADU WhatsApp : 8333012184

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

ప్రార్థించండి!   పాల్గొనండి!!   దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.

బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.



## 'సత్య స్వరూపుడు'

**నీ (దేవుని) వాక్యమే సత్యము ★ నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము ★**

దేవుని వాక్యమే సత్యమని బైబిలు నిర్ద్వందంగా తెలుపుతుంది. సత్యమన్నదానికి మరో పర్యాయ పదం 'నిజం' అంటారనేకులు. క్రైస్తవులు మాత్రం దేవుని వాక్యాన్నే 'సత్యము' అంటారు. నిజమన్నది అబద్ధమవొచ్చునేమోగాని, 'సత్యము' అలా ఎన్నటికీ కాదు.. కానేరదు. 'సత్యము' స్థిరమైనది. మారనిదన్నదే క్రైస్తవులకున్న ఓ బలమైన విశ్వాసం. అందుక్కారణం అది బైబిల్లో సంపూర్ణం. మార్పునొందజాలని అక్షర సాక్ష్యం. మరి నిజమెలా అబద్ధమౌతుంది? చంద్రబింబం అద్దంలో కన్పడినంతమాత్రాన అది అంత చిన్నది కాదన్నది నిజం. అద్దంలో పట్టేంత చిన్నదిగా ఉండడమన్నది నిజం. అలాగే అంత చిన్నదీ కాదన్నదీ నిజమే. అదొక గ్రహం. భూమి కంటే కొంత చిన్నదన్నదే అసలైన నిజం. అలాగే లోకుల వాగ్దాటి, అబద్ధ సాక్ష్యాధారాల వల్ల ఎన్నో నిజాలు సమాది చేయబడుతున్నాయి. అబద్ధాలైపోతున్నాయి. అందువల్లే 'సత్యము' అంటే సత్యమేగాని, 'నిజం' అనేందుకు క్రైస్తవ పండితులు ఒప్పరు. నిజమన్న పదం 'సత్యానికి' పర్యాయపదం కాదంటూ వివరిస్తారు. అందుక్కారణం? దేవుని మాటలే 'సత్యము'. అవెన్నటికీ మారవు. మార్చేశక్తి ఎవరికీ లేదు. మార్చలేరు కూడా! 2

**చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం) డైరెక్టర్లు & తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది బోధల్లో ఘనులే (నా)?!**
**వారి స్వసాక్ష్యాలు మరియు వారి కుటుంబ సాక్ష్యాలను గురించి వినబడేవాటిలో నిజానిజాలేంటి?** 2

5 'క్రైస్తవనాడు' రాతలపై... **ఎట్టకేలకు ఓఫీర్ స్పందన!.. గుండాబత్తిని డిబేట్!!**


**మంత్ర తంత్ర గారడీ విద్యలతో క్రైస్తవలోకాన్ని భ్రమపరుస్తూ ధన సంపాదనే ధ్యేయంగా...**
**దుర్బోధలతో విశ్వాసుల్ని గలిబిలికి లోనుగావిస్తున్న మోసగాళ్లు!** 8



తల్లి ప్రియాన్ని కోరుతుంది.
ప్రియంగా మనల్ని చూస్తుంది.
తండ్రి హితాన్ని కోరుతాడు.
ఈ రెండూ కోరేవాడే దేవుడు.
- చినజీయర్



దేవుడు నీకు తోడుంటే నీవు అందరికీఇష్టుడవుగా ఉంటావు.. ఒక్క సైతాను, వాడి బిడ్డలకు తప్ప.
- బిషప్ జాన్ పి. లాజరస్
రాజమండ్రి



ఓటమి అనుభవాన్ని ఇవ్వాలి కాని ఆవేశాన్ని కాదు
- పవన్ కళ్యాణ్
'ఖుషి' చిత్రంలో

Living Word Theological College

College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

Our specialities :
Highly qualified & experienced professors
Homely Atmosphere,
On field training, fully equipped Library

For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313

ఆంధ్రప్రదేశ్ **N**ORTH **E**AST **W**EST **S**OUTH తెలంగాణ

## తొలిసారి తెలంగాణకు!





తెలంగాణ రాష్ట్రమేర్పడి రెండేండ్లు గడిచిన తర్వాత భారత ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించారు. పలుకార్యక్రమాలకు శంఖుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు చేసారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసీయార్ పాలనను ప్రశంసించారు. తెలంగాణకు ఢిల్లీకి తేడాలేదన్నట్లే భరోసానిచ్చారు. కెసియార్ కూడా అందుకు తగ్గట్లే స్పందించి. మోడిచే వాగ్ధానాలతోబాటు ప్రజల ప్రశంసలూ అందుకున్నారు. ఢిల్లీ ప్రభుత్వం తెలంగాణకు ఏ విధంగా సహకరిస్తుందో వేచి చూడాల్సిందే!

## కెవిపీ వల్లే ఢిల్లీ కదిలింది.. ప్రత్యేక హోదాపై స్పందించింది!



కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు పెద్దల సభలో ప్రవేశపెట్టిన బిల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశాన్ని ఢిల్లీలో కదిలించింది. తెలుగు దేశం పార్టీ తప్పనిసరి పరిస్థితుల్లో మద్దతినివ్వాల్సి వచ్చిందన్నది విశ్లేషకుల మాట. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం అలాంటిది మరి అని వారంటున్నారు. ఏదేమైనా మొత్తానికి ఢిల్లీ దిగొచ్చింది. ఈ సమయంలో మరింత పట్టుదలగా అన్ని పార్టీలు తమిళనాడు నాయకుల్లా ఏకతాటిపై నిలవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగైతేనే మనకు రావాల్సినవి అన్నీ రాబట్టుకోగలమన్నది అత్యధికుల ఆశ. ఆ ఆశ తీరితే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనను పరుగెత్తిస్తారని, ప్రతిపక్ష నాయకుడు జగన్ బందులకు, దీక్షలకు మరో మార్గం వెతుక్కోవాల్సిందేనని తెలుగు తమ్ముళ్లు బహిరంగంగానే చర్చించుకొంటున్నారు.


సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)

వివరాలకు :
09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027



2 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 ఆగస్టు 2016




(మొదటిపేజీ తరువాయి)

'సత్యవంతుడు' సర్వలోకులకు తండ్రియైన దేవుడన్నదే యేసుక్రీస్తు బోధ. యేసే 'సత్యము' అని దేవున్ని తెలిపే గ్రంథమైన బైబిలు సాక్ష్యం. దేవుడు 'సత్యవంతుడు'.

యేసుక్రీస్తు 'సత్యదేవుడు' ఇది బైబిలు ద్వారా లోకానికి తెలియబడినది. దాన్ని ఎరుగుతూ అనేకులకు తెలుపుటకే యేసుక్రీస్తు శిష్యులను ఏర్పాటు చేసుకున్నారు. వారి ప్రచారం ఆ తరం నాడు మొదలై యుగాంతం వరకు అప్రతిహతంగా సాగుతూనే ఉంటుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. దేవుని వాక్యము సత్యము. ఆ సత్యమునకు స్వరూపమే ప్రభువైన యేసుక్రీస్తు. ఇది బైబిలిచ్చే ఘనమైన సాక్ష్యం. లోకానికి క్రైస్తవులచే ప్రకటింపబడుతున్న దైవ సందేశం.

**ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను;** ★

దేవుడు తన వాక్యము ద్వారా లోకానికి తెలియజేసిన ఆజ్ఞలు, కట్టడలు పాటిస్తే ఈ లోకం సుఖ సంతోషానందాలతో పరలోకమే అయ్యేది. కాని, సాతాను ఉచ్చులోపడి తద్విరుద్ధంగా అనేకులు జీవిస్తూ సమాజానికి పీడగా దాపురిసు _న్నారు. వారిలో కొందరు లోక కంటకులుగాను మారి'పోతున్నారు'. తమ దేహాలను సైతం తునాతునకలు జేసుకుంటున్నారు. అమాయకుల నెందర్నో పొట్టనబెట్టుకుంటున్నారు. సభ్యసమాజం లో నిస్సిగ్గుగా తమ చేష్టలను సమర్ధించుకుంటు న్నారు. ఇంతకంటే హేయమైనది మరొకటి లేదన్న పెద్దలనూ బలితీసుకుంటున్నారు. అందనేకులు మేమూ దేవునికి 'వీర' భక్తులమంటుంటారు. అంతకంటే దౌర్భాగ్యం మరోటిలేదన్నది 'సత్య'దూరంగాదు.

**ఆయన (యేసుక్రీస్తు) మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము.** ★

శక్యమైతే మన ప్రాణం సహోదరుల నిమిత్తం పెట్టాలన్నది యేసుబోధ. దాన్నే నాడు ఆయన శిష్యులు అనుసరించారు. తమ చేతల్లో లోకానికి చూపారు. అదే క్రైస్తవులకు మాదిరి. దేవుడు నాడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని వారు తమ బ్రతుకున కనబర్చలేకపోయారు. దాన్ని పాటించుట అసాధ్యమన్నచందాన వారి జీవనం బైబిల్లో సుస్పష్టం. మనుషులు పాటించని కట్టడలు దేవుడిస్తారాయన్న ఇంగితం కూడా వారిలో లేదన్నదే క్రైస్తవ పండితుల అభిప్రాయం. కాబట్టే వారు దేవుని సత్యమును అవలంబింపలేక'పోయారు'. దేవుడిచ్చిన 'సత్యము'నకు స్వరూపంగానే యేసు జీవించారు. ప్రతి ఆజ్ఞను కట్టడను తన బ్రతుకున నాడున్న వారికి కనబర్చారు. తద్వారా తన్ను వెంబడించే వారికి మాదిరి చూపారు. అది వారికి నచ్చలేదు. వారికే ఏంటి? నేడున్న అనేకులకూ అదినచ్చదు. అందుకు అక్షరసాక్ష్యంగా 'వారిలో మంచివారు ముండ్ల చెట్టు వంటి వారు' అని మంచివారిని గురించి బైబిలంటోంది.

**నీ (దేవుని) వాక్య సారాంశము సత్యము.** ★

దేవుని వాక్యము సత్యము.. దాని సారాంశము సత్యము. దాన్ని సంపూర్ణంగా 'తనలో' లోకానికి చూపిన 'సత్యస్వరూపుడు' ప్రభువైన యేసుక్రీస్తు. ఇది క్రైస్తవుల సంపూర్ణ విశ్వాసం. ఆ విశ్వాసమే లోకానికి ప్రకటించబడుతుంది. దాన్ని బట్టే అనేకమంది తమ పాత బ్రతుకుల్లోనున్న అనేక దుష్టక్రియలను విడచి సమాజానికి మేలుచేసేవారిగా మారిపోతున్నారు. తుదకు తమకున్నవీ పోగొట్టుకునేందుకు ఇష్టపడుతున్నారు. తద్వారా వారి కుటుంబాలకేగాక వారి తరం వారికి, ఇతరులకు కూడా ఉపకారులై కీర్తించ బడుతున్నారు. అందును బట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం. అట్టి ఆశీర్వాదాలకు కారణభూతుడు, ప్రభువైన యేసుక్రీస్తును మరింత మందికి సత్యవాక్యప్రకారము పరిచయం చేయాలన్న ఆశ కలిగుండుట క్రైస్తవుల లక్ష్యం కావాలన్నది బైబిలు. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవుని వాక్య వాగ్దానాన్ని బట్టి ఆ లక్ష్యానికి చేరువౌతూనే ఉంది. తద్వారా దేవుని సేవ, దేశ సేవలో మున్ముందుకెళ్లాలని ఆశిస్తూ.. వారు అందరికోసం ప్రార్థిస్తుంటారు. అదే వారికి 'సత్యవంతుడైన' దేవుని ద్వారా 'సత్యస్వరూపుడైన' యేసుక్రీస్తు చూపిన, నేర్పిన మాదిరి. అందుకు 'దేవునికి స్తోత్రము'.

# సేవకు సర్టిఫికెట్లే అవసరమా?!

ఏదైనా ఓ విషయాన్ని కూలంకషంగా తెల్సుకోవా లన్న 'ఆసక్తి' విశ్వాసుల్లోనే కాదుగాని కాపర్లలోను ఉండాలని హితవు పలుకుతున్నారు వాక్య ప్రేమికులు. ఇది లోపించిన అనేకమంది ఎందుకూ పనికిరాని 'సర్టిఫికెట్లు' సంపాదించుకునేందుకు, తద్వారా తామో 'పండితులమన్న' భ్రమలో బ్రతికేందుకే ప్రయాసపడుతున్నారని అట్టి కోవకు చెందిన వారందరూ ధౌర్భాగ్యులే అంటున్నారు వాక్యాసక్తి పరులు. వారు భోజనాలకు, నెల నెల ఇచ్చే 'చిల్లర' కోసం వాక్యాన్ని నేర్చుకుంటున్నా, ఇతరులతో మాత్రం అది చెప్పక దాన్ని దాచిపెట్టి వాక్యంమీద ప్రేమతో నేర్చుకుంటున్నవారిగా భ్రమ పర్చజూస్తారనీ చెబుతున్నారు. సర్టిఫికెట్లుంటేనే దేవుడు వాడుకోరు. క్రైస్తవులైనవారందరూ 'మహోన్నతుని విద్య' నెరగాలి. అందుకనుకూలంగా జీవించాలి. తగు విధంగా 'మనకున్నంతలోనే' ఇతరులకు సహాయసహకారాలందించాలి. అందుకు 'కుటుంబమంతా' శ్రమించాలి. ఇట్టి సాక్ష్యం కలిగుండాలి. తామంటున్న వీధిలోనే అల్లరిపాలైన కుటుంబాలు దైవోగ్రతను మరింతగా తమపైకి తెచ్చుకొని నాశనమవుతాయేగాని, దేవున్ని ఎంత మాత్రము మహిమపరచలేవని వాక్యంలో పట్టున్న వారేగాక విశ్వాసులూ చెప్పుకుంటున్నారు. 'భోజనాల'కోసం, 'చిల్లర డబ్బుల'కోసం బైబిలు నేర్చుకున్నట్లు, సువార్తచేస్తున్నట్లు ఇతరులకు తెలిసిన తరువాత లోకానికి వారు చెప్పే సాక్ష్యలు ఏం చెల్లుతాయి? సిగ్గు లేకుండా చెబితే వారున్న వీధిలో ఉన్నవారెలా నవ్వుకుంటారో తెలిసిందే! అట్టి బుద్ధిహీనుల ప్రవర్తనలవల్ల ప్రభువు నామం దూషించబడదాయని వాక్యాన్నిబట్టి హెచ్చరిస్తూ ప్రశ్నించేవారెందరో! మన బ్రతుకులను గురించి మనం చేసే 'క్రియలే' చెబుతాయి. క్రియలులేని 'విశ్వాసం' ఎవరిపై? ఎందుకు? మనం కుటుంబంతో సహా క్రీస్తుకు సాక్షులంగా జీవిస్తే ఆ సాక్ష్యాన్నిబట్టి మనకోసం ఓనాడు మన చుట్టు ప్రక్కలనున్నవారేగాక, మన వీధి, ఊరు మాట్లాడుతుంది. తద్వారానే దేవునికి మహిమ. అట్టి వారిని గురించి 'దేవుడే సాక్ష్యమిస్తారు'. ఆ సాక్ష్యం మనమున్న చోటనుంచి ఎంతదూరం వెళ్తుందో.. మ్రోగుతుందో మనం చెప్పలేము. కనీసం ఊహించనూలేము. అట్టి దేవున్ని ఆయనిచ్చిన వాక్యం ద్వారా దినదినం ఎరుగుతున్న విధానాన్ని బట్టి, ఆ ఎరిగిందాన్ని 'క్రైస్తవనాడు', పాఠకులైన మీరు మరియు మా కుటుంబీకుల ద్వారా మరనేకులకు తెలిపే 'భాగ్యాన్నిచ్చిన' ఆయన కృపను బట్టి ఆ 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా. **- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

## శతవత్సరముల పైబడి జీవించిన వారు

| క్రమ సంఖ్య | బ్రతికిన సం॥ | వ్యక్తి పేరు | బైబిల్ రిఫరెన్సు |
|---|---|---|---|
| 1. | 969 | మెతుషెల | ఆది 5:27 |
| 2. | 962 | యెరెదు | ॥ 5:20 |
| 3. | 950 | నోవాహు | ॥ 9:29 |
| 4. | 930 | ఆదాము | ॥ 5:5 |
| 5. | 912 | షేతు | ॥ 5:8 |
| 6. | 910 | కెయినాను | ॥ 5:14 |
| 7. | 905 | ఎనోషు | ॥ 5:11 |
| 8. | 895 | మహలలేలు | ॥ 5:17 |
| 9. | 777 | లెమెకు | ॥ 5:31 |
| 10. | 800 | షేము | ॥ 11:10,11 |
| 11. | 464 | ఏబెరు | ॥ 11:16,17 |
| 12. | 438 | అర్పక్షదు | ॥ 11:12,13 |
| 13. | 433 | షేలహు | ॥ 11:14,15 |
| 14. | 365 | హనోకు | ॥ 5:23 |
| 15,16 | 239 | పెలెగు, రయూను | ॥ 11:18-21 |
| 17. | 230 | సెరూగు | ॥ 11:22,23 |
| 18. | 205 | తెరహు | ॥ 11:26-32 |
| 19. | 180 | ఇస్సాకు | ॥ 35:28 |
| 20. | 175 | అబ్రాహాము | ॥ 25:7 |
| 21. | 148 | నాహోరు | ॥ 11:24,25 |
| 22. | 147 | యాకోబు | ॥ 47:8 |
| 23,24,25 | 137 | ఇష్మాయేలు,లేవి,అమ్రాము | ॥ 25:17 నిర్గమ 6:16, 6:20 |
| 26. | 133 | కహాతు | ॥ 6:18 |
| 27. | 127 | శారా | ఆది 23:1 |
| 28. | 123 | అహరోను | సంఖ్యా 33:39 |
| 29. | 120 | మోషే | ద్వితీ 34:7 |
| 30,31 | 110 | యోసేపు, యెహోషువ | యెహో. 24:29 |



తిరుగుళ్ళ.ఎస్.ఆర్
చీపురుపల్లి
విజయనగరం

### చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం) డైరెక్టర్లు & తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది

# బోధల్లో ఘనులే (నా)?!

## వారి స్వసాక్ష్యాలు మరియు వారి కుటుంబ సాక్ష్యాలను గురించి వినబడేవాటిలో నిజానిజాలేంటి?

విదేశీ స్వదేశీ క్రీస్తు భక్తుల సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెట్టే బోధకుల బోధకుల్లో దేవుని వాక్య వ్యతిరేకాల్ని 'వాక్యాను సారంగా' బట్టబయలు చేస్తూనే ఉన్నాం. విశ్వాసులెవరూ మోసపోయి తమకున్నది అట్టి వారి 'మాయ'లో పడి పోగొట్టుకోరాదన్న అనేకుల కోరిక మేరకే ఆ వివరణలు ఇస్తున్నాం. ఆ వరుసలోనే ఇకపై 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం)' వారి బండారాన్ని బయటపెట్టనున్నాం. డైరెక్టర్లమంటూ కోట్లు కూడబెడుతూ బిడ్డల జీవితాల్లో జరిగిన.. జరుగుతున్న అనేక పరిణామాలను బట్టి ఆ ఆస్తుల్ని ఆ యా డైరెక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారని తెలుస్తోంది. వాక్యమే గొప్పదంటూ బోధించే వారి బోధల్ని, బ్రతుకుల్ని అదే వాక్యపు వెలుగులో విశ్లేషించనున్నాం.

### దేవుని తెలిపే సభలా? ఆసుపత్రులా?

దేవుని సువార్త ప్రకటించుట మాని, హాస్పిటల్స్‌కు దీటైనట్లు.. ఒకింత వాటికంటే మేమేగొప్పంటూ స్వస్థతలు పేరట దోచుకుంటున్న వారినీ సమాజానికి మరింతగా తెలియజేయాలనుకుంటున్నాం. విశ్వాసుల విశ్వాసాన్ని బట్టి దేవుడు వారిని స్వస్థపరుస్తారని బైబిలు తెలుపుతుంది. ఎవరు ఎలా స్వస్థపడ్డా అందుక్కారణం అది వారికి దేవుని ఉచిత కృపవల్లే జరిగిందని నమ్మాలి. దేవునికి స్తోత్రము చెల్లించాలి. అంతేగాని స్వస్థపడింది 'స్వస్థతావరంగల భక్తుల(?)' వల్ల కాదు.. కానేరదు అన్నది ఎరగాలి. విశ్వాసులూ.. ప్రార్థనాతైలం మిమ్మల్ని బాగుచేయదు. అసలు ప్రార్థనా తైలాలే ఉండవు. మనల్ని బాగు చేసేది దేవుడే.. మన ప్రభువైన యేసుక్రీస్తే. అని మరోసారి తెలియజేస్తున్నాం. దుర్బోధకుల్ని, మోసగాళ్ల బోధల్లోగల మోసాల్ని.. తద్వారా వారు చేస్తున్న తంత్రాల్ని ఇకపై వరుసగా.. ప్రచురిస్తాం.. చదవండి, దేవుని వాక్య సారాంశమే సత్యము అని బైబిలు చెప్పిన దాన్ని గౌరవించి మేం చెప్పేదీ పరీక్షించండి. సమస్తాన్నీ పరీక్షించి మేలైనదాన్నే చేపట్టాలన్న వాక్యాన్ని నెరవేర్చండని మరోసారి కోరుతూ.. దేవుని వాక్యం కోసం నిరంతరం పోరాడే **- బ్రదర్ వైకెయార్.**

...పరీక్షించుకో!

# ధనం కోసమా లేక దైవం కోసమా?!



**ఇతరులను, క్రైస్తవులను మీ ఫోన్ ద్వారా పలుకరించేది లేక దర్శించేది ధనం కోసమా లేక దైవం కోసమా?!**

**ధనంకోసం :** ఆయాచితంగా సహకరించమనుట లేక మరే విధంగానైనా ధన సంపాధనకై ప్రయాసపడుట ఈ కోవకు చెందేవి.

**దైవం కోసం :** వాక్యాన్ని మరింత ఎరుగుట. వాక్యంలో బలపడేందుకు ప్రశ్నలు, సందేహాలు నివృత్తి చేసుకొనుట. సువార్త చెప్పేందుకు ఆయత్తపడుట ఈ కోవకు చెందేవి.

(పై రెండు అంశాలకు చెందేవి ఇంకా ఉన్నాయి. టూకీగా ఇచ్చాం)

ఇప్పుడాలోచించండి! సరిచూచుకోండి!! సరిచేసుకోండి!!!

మీరు దేనికోసం ఇతరులతో, సహోదరులతో టచ్‌లో ఉంటున్నారో! సంప్రదిస్తున్నారో!

*ఇచ్చిపుచ్చుకొనుట తప్పుకాదు. ముందు ఇవ్వండి. ఆ తర్వాత అడగండి.. పొందండి*


*– బ్రదర్ వైకెయార్.*

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేవునికి స్తోత్రం.. ఓ దశాబ్దం పూర్తి

**యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెనన్నది బైబిలిస్తున్న సాక్ష్యం.** అది మనందర్లోనూ నెరవేరాల్సినదే అంటారు బైబిల్లో పట్టున్నవారు. క్రీస్తుశకం 2006 ఆగస్టు 20న ప్రారంభమైన 'క్రైస్తవనాడు' పేపరు ఓ దాశాబ్దం పూర్తిచేసుకుంది. తెలుగు క్రైస్తవలోకాన సంచలనాలకు వేదికైంది. అది నాటి నుంచి నేటి వరకు పాఠకులిస్తున్న సాక్ష్యం. అందుకు 'దేవునికి స్తోత్రం'. దేవుని గ్రంథంలో ఉన్నదున్నట్లుగానే ఉపమానాలతో తెలుపుతున్నాం. అలా తెలిపే సమయంలో ఎన్నో విమర్శలనెదుర్కొన్నాం. అయినా **"దేవుని వాక్యమే సకలాశీర్వాదాలకు కారణం.. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు'కు ఆయుధం"** అన్న నినాదంతోనే ఈ దశాబ్దమంతా ముందుకు సాగాం.. ఇకపైనా ప్రభువు కృపతో, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో మున్ముందుకు సాగుతూనే ఉంటాం. దానికి అనుక్షణం సహకరించే ప్రేమయైన 'దేవునికి స్తోత్రము'. పాఠకులైన మీకు వందనాలు. **'దేవుని వాక్యమే సత్యము'** అని ప్రభువైన యేసుపలికారు. ఆ వాక్యమే మనలో కార్యసిద్ధి కలుగజేస్తుందన్నది బైబిలు ద్వారా దేవుడిస్తున్న భరోసా. ఆ భరోసాతోనే మనందరం మున్ముందుకు సాగాలని ఆశిస్తున్నాం. అంతేగాని దేవుని పేరట అనేకులు చేస్తున్న టక్కుటమారా విద్యలతో కాదని మరోసారి గుర్తుచేస్తున్నా. బైబిల్లోగల లేఖనాలు ఏం చెబుతున్నాయో.. వాటి భావమేంటో ఎరుగని వారే మోసగాళ్ల మాయలో పడి తమకున్న ఆస్తిపాస్తుల్ని పోగొట్టుకుంటారు. శరీరపరంగాను అనారోగ్యాలను పెంచుకొంటుంటారు. అందువల్ల అందరూ బైబిలును చదివి గ్రహిస్తూ ధ్యానించాలి. వాటి భావాలను ఎరిగి భయభక్తులతో బ్రతకాలి. దుర్బోధకులు ఎంతటివారుగా కనబడుతున్నా వెరువక వారిని ఖండించాలి. యేసు నాడు అలానే చేసారు. నేడు మనమూ అలానే చేయాలి. అది మనమున్నంతకాలమూ సాగాలని కోరుతూ.. ప్రార్థిసున్నాం.



"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# దేవునికి సాటి ఎవరు?

**గొప్ప కార్యములు చేసిన దేవా, నీతో సాటియైన వాడెవడు? ★**

**టె**క్నాలజీ అభివృద్ధికి ఆధారం ప్రకృతే! ప్రకృతిలో అనేక పదార్థాలను ఉపయోగించుకుంటూ టెక్నాలజీని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే ప్రకృతిలో ఉన్న జీవులను చూచి మరికొన్ని ఆవిష్కరణలు చేసారనీ మనకు తెలుసు. ఉదాహరణకు తూనీగను చూచి హెలీకాప్టర్‌ను, రోకలిబండిని చూచి రైలును ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఏవి ఆవిష్కరించినా ముడిసరుకు ప్రకృతినుండే స్వీకరించబడిందన్నది నిజం.

ఆవిష్కరింపబడుచున్నవి ప్రకృతిలో కొన్నింటిని చూచుట లేక ఉపయోగించుట వలన మాత్రమే. అంటే దేన్నైనా ఆవిష్కరించేటప్పుడు అది ప్రకృతిలోగల ఏదో ఓ దానికి నఖలుగానే కన్పడుతుంది. దేవుడు ఈ సర్వసృష్టిని చేయుటకు మాదిరిగా దేన్ని తీసుకొని ఉంటారోనన్నది ఓ ప్రశ్నే. దానికి జవాబు దొరికే ఏకైక చోటు బైబిల్ అనే ఓ చిన్న పుస్తకం. కాని అందున్న సంగతులు అనంతం. పరిశోధించువారికి అవి ఆశ్చర్యానందాలు కల్గిస్తాయన్నది నిర్వివాదం.అందువల్ల దేవుని గూర్చి తెలుసుకోగోరువారు తప్పనిసరిగా బైబిల్‌ను చదివి ధ్యానించాల్సిందే. అందులో ఆయన మనస్సుంది. మనుష్యులకు ఆయన మహిమేంటో తెలియజేసే ఒకే ఒక గ్రంథం బైబిల్‌ని కలిగుండుట తద్వారా దేవుని, ఆయన కుమారుని ఎరుగుట మన భాగ్యం.

ఇక వివరణలోకి వెళ్దాం...

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు ★**

పై వాక్యంలో ఆయన 'మాత్రమే' అని వ్రాయుటకు కారణం ఇంకెవరూ లేరని, ఆశ్చర్యపోయే కార్యాలు దేవుడు తప్ప మరెవరూ చేయలేరని అర్థం.

**ఆకాశములు దేవుని మహిమను 'వివరించుచున్నవి' అంతరిక్షము ఆయన చేతిపనిని 'ప్రచురపరచుచున్నవి' ★**

వివరించుటకైనా, ప్రచురించుటకైనా జీవం ఉండాలి. నిర్జీవ వస్తువులు వివరించలేవు, ప్రచురించుటా జరుగదు. పై వాక్యాలనుబట్టి దేవుడు చేసిన సృష్టియావత్తుకు జీవముందని అర్థమౌతుంది.

దేవుని జ్ఞానం గూర్చి ఇటువంటి వచనాలు బైబిల్‌లో కోకొల్లలు. మచ్చుకో రెండు చదివారు. దేవుని గూర్చి ఇలా ధ్యానం చేసుకుంటూపోతే అనేక ఆశ్చర్యకర విషయాలు, అబ్బురపరచే వచనాలు బైబిల్లో చదువగలం. అలాగే దేవుడు పరిశుద్ధుడని బైబిల్‌లో మాత్రమే చూడగలం.

**దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం.**

అటువంటి దేవున్ని మనుష్యులతో సమానంగా పాపాల, దోషాల పుట్టగా అనేకులు చిత్రీకరించారు. వారి వారి గ్రంథాల్లో వివరించారు. అట్టివారినే దేవుళ్లుగా వర్ణించారు..కొలుస్తున్నారు. మనుష్యుల్లా దేవుడే పాపానికి లోబడితే వారిని దేవుడనగలమా? దేవుడే అలా ఉంటే ఇక మనుష్యులు తప్పుచేయరా? చేస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తే అట్టి దేవుడనబడినవారి దగ్గర సమాధానం ఉంటుందా? ఆలోచించాలి! పాపాలను బట్టి మనుష్యులకు నరకదండనని అనేకమంది ఆధ్యాత్మిక గ్రంథకర్తలు రకరకాల పుస్తకాల్లో వివరించారు. వారు వివరించినది నిజమైతే ఈ లోకపాపాలకు లొంగిపోయి దేవునిగా పిలువబడుతున్న వారికే ముందుగా నరకదండన వేయాలి కదాయని ప్రశ్నిస్తే అవన్నీ దైవలీలల్లో భాగాలని సమర్థించుకోజూచుట వింటున్నాం.. చూస్తున్నాం.

దేవునికి, పాపానికి సంబంధమే లేదని బైబిల్ ఘంటాపథంగా చెబుతుంది. పాపము సాతాను సంబంధమనీ చెబుతుంది. సర్వోన్నతుడైన దేవున్ని అన్వేషించే పనిలేకుండా బైబిల్ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చారు. 'అందుకు దేవునికి స్తోత్రము'. బైబిల్ ద్వారా తెలుసుకున్న విషయాలను ఎదుటివారికి తెలియజేస్తూ ముందుకుసాగాలి. దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం. ఆ మార్గాన్ని దైవచిత్తానుసారంగా ఎరుగుటయే వివేకం. వారికే దేవుడు ఆసన్నుడు.

వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.★

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# పితరులు నేర్పిన పాఠాలు


బిషప్.ఎం.ఎ.పాల్

చరిత్ర పుటలను తిరగవేయగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్ధేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగియుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవలన సంరక్షకుడుగా ఉండెడివాడు - దాస్తావేజులు వ్రాయువాడు - 18:18)

77వ కీర్తన 1-3 వచనాలలో "నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడి యున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లక యున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచు చున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడనీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను" అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

"తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించు కొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను" (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనా కారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చేసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతాను భవములో ఆయా కాలము లయందు, సమయము లందు తన అనుభవ ములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆద రణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రులు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు.

దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతరములకూ తెలియజేయబడు చుండుటకు గాను హృదయంతరంగమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమై యున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రర్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను" (కీర్తన 78:1-8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపనించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19-21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నంఉడి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి" (కీర్తన 78:11-18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్యము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం.

40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. " యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చెయును" (కీర్తన 28:5)

"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను" (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు" (సామెతలు 22:6)


యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరములవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.


ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వివరములకు : 9 666 444 222

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ 60 నిమిషాల ఆడియో కేసెట్‌లో 565 అడుగుల టేపు ఉంటుంది.

❖ కప్పలన్నింటిలోనూ గోలియత్ జాతి కప్పలు అతి పెద్దవి. ఇవి 33 సెం.మీ. పొడవు వరకూ పెరుగుతాయి.

❖ ఆరోగ్యవంతుడైన ఓ వ్యక్తి సాధారణంగా ఒక్క బూడిదరంగులోనే 500కు పైగా షేడ్స్‌ను చూడగలడు.

❖ ఐన్‌స్టీన్, హెలెన్‌కెల్లర్, అలెగ్జాండర్, నెపోలియన్, జూలియస్ సీజర్... వీరంతా ఎడమ చేతి వాటం కలవారే.


❖ కుక్కలు ఎక్కువగా ఉన్నది అమెరికాలో. రెండవ స్థానంలో ఫ్రాన్స్ ఉంది.

❖ కోలా వేలిముద్రలు మనిషి వేలిముద్రలను పోలి ఉంటాయి.

❖ మోనోక్లిడ్ పాము విషం కింగ్‌కోబ్రా విషం కన్నా శక్తివంతమైనది.

❖ చైనా తన ఆహార అవసరాలలో భాగంగా 10శాతం బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు 80శాతం మేర పెరుగుతాయి.





❖ అలస్కాను 1867లో రష్యా నుంచి ఎకరా భూమి రెండు సెంట్లు (డాలరుకు వంద సెంట్లు) లెక్కన అమెరికా కొనుగోలు చేసింది.

❖ ఆవు పాలతో పోల్చితే ఒంటె పాలలో పది రెట్లు ఐరన్ ఎక్కువగా ఉంటుంది.




❖ సీటు బెల్టు పెట్టు కోవాలనే నిబంధనను ప్రపంచంలోనే మొదటిసారి న్యూయార్క్‌లో 1984లో అమల్లోకి తెచ్చారు.



❖ ప్రపంచంలోనే అతి చిన్న దేశమైన వాటికన్‌సిటీ వైశాల్యం 109 ఎకరాలు.

❖ సుత్తి... కొట్టేవైపు భాగాన్ని చీక్ అనీ పిడి అడుగు భాగాన్ని పీన్ అనీ అంటారు.

❖ అమెరికా అధ్యక్షభవనం వైట్‌హౌస్‌లో 1825 దాకా ఆధునిక టాయిలెట్ లేదు.



## చాకిరేవు

-ఎడిటర్

# చల్లబడిన..చచ్చుబడిన సేవలు!

విశాఖలోనే కాదుగాని రాష్ట్రంలో చాలామంది ఈ కోవలో ఉన్నారని బలంగా విన్పిస్తోంది. విదేశీ దొరల డబ్బు ప్రవాహంలా వచ్చినంత వరకు ఆస్తులను కూర్చుకొని, కాస్తో కూస్తో సేవంటూ రకరకాలుగా ఖర్చులు చేసిన మినిస్ట్రీలెన్నో ఇప్పుడు చతికిలబడ్డాయి. సేవల్లో చల్లబడ్డాయి..చచ్చుబడిపోయాయి. అప్పుడు కూర్చుకొన్న ఆస్తులు ఏమాత్రం తరగనీయకుండా సేవంటూ ఇప్పుడు పబ్బం గడిపేస్తున్నారు. ఇప్పటికీ పట్టు వదలకుండా విదేశీ, స్వదేశీయుల దగ్గర దండుకొనేందుకే ప్రయాసపడుతున్నారని వింటున్నాం. ప్రస్తుతానికి వీరు అప్పట్లో కూర్చుకొనే ఆస్తులమ్మితే చాలు, వీరి జీవితకాలమంతా సేవ చేయొచ్చు అని చెప్పుకున్న కాపర్లూ ఎక్కువగానే ఉన్నారు. మరి కొందరైతే అలా ఆస్తులమ్మి కుమారులకిచ్చి వ్యాపారాలు వెలగబెతున్నవారేగాక వ్యాపారాల్లో దివాళా తీసినవారూ ఉన్నారని తెలుస్తోంది. ఈ కోవలో విశాఖలో ఓ మినిస్ట్రీ వారున్నారని బహిరంగంగానే ఆ మినిస్ట్రీని గురించి మాట్లాడుతున్నారు. మరో రకం క్రైస్తవనాయకులైతే ప్రక్క ప్రక్కనే దొరల సొమ్ముతో 'ఎకరాల కొలదీ' భూములు కొన్నారనీ చెప్పుకుంటున్నారు. చర్చి పేరున ఆరాధనా స్థలాన్ని ఓచోట కొంత కాలం దేవుడు చెప్పాడని నడిపిన వారూ ఉన్నారు. తర్వాత దాన్ని ఖాళీ చేసి మునుపటి స్థలంలోగల కట్టడాన్నే కొంచెం మార్పు చెందించి వాడుతున్నారని చెబుతున్నారు. దేవుడు చెప్పిన స్థలమంటూ ఒకసారి ఒకచోట, దేవుడు చూపారంటూ మరలా పాత చోటే ఆరాధన జరుపుతున్న వారు విశ్వాసుల్లో కొందర్ని అమాయకుల్ని చేసి బురిడీ కొట్టించి తమ పబ్బం గడుపుకొనే వారు కాదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. దేవుని పేరు చెబుతూ ఇట్టి మోసాలకు పాల్పడే వారు క్రైస్తవులు కానేరరంటూ బహిరంగ చర్చలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయి. అవి రానున్న రోజుల్లో క్రైస్తవ్యానికి మరింత బలం చేకూరుస్తాయని బైబిల్లో పట్టున్న వారు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

చల్లబడిన.. చచ్చుబడిన సేవల్లోనున్న మినిస్ట్రీల వివరాలు, ఆ యా నాయకుల ఫొటోలతో సహా ప్రచురిస్తాం. బైబిల్లో ఏం వ్రాయబడిందో, వారెలాంటి సేవలు వెలగబెట్టారో కూడా వివరిస్తాం. ఎందువల్ల వారి సేవలు అలా భ్రష్టుపట్టిపోయాయో, అందుక్కారణమేంటో కూడా అందరికీ తెలియాలి. తద్వారా మిగిలిన వారు సక్రమసేవ చెయ్యాలి. ఇదే అనేకమంది బైబిల్లో పట్టున్న వారి ఆశ. మా కోరికా అదే. దేవుడు మా అందరి కోరికను మునుపటివలే వెంటనే తీర్చును గాక!

# పరుగిడువేగమె – ప్రభువు వచ్చువేళాయే




వివేకవతి.జో.
అధ్యక్షులు
తెలుగు బాప్టిస్ట్ సంఘం
నెల్లిమర్ల

కొమ్మల నడుమ రెమ్మలమీది కోకిలమ్మ నడిగా.
ఎవరు నేర్పారమ్మ నీకు? ఇంత వీనులవిందైన సుస్వర గానం?
నిన్ను- నన్ను సృజించిననిత్యనివాసి యెహూవ దేవుడేను సుమా.
విరజాజులనడిగా సిరిమల్లెలనడిగా
ఎవరు చెప్పారమ్మ మీకు? ఇంత సుగంధ పరిమళాలు వెదజల్లమనీ?
నిన్ను- సృజియించిన అతిసుందరుడు ఆత్మరూపి యెహోవా దేవుడేనమ్మా.
చుక్కలనడిగా, చుక్కలనడుమ జాబిల్లినడిగా,
ఎవరునింపారమ్మ? ఈ జిగులు వెలుగుల కాంతి రవముతోమిమ్ము?
నిను-నన్ను సృజియించిన అపర తేజోమయుడు నీతిభాస్కరుడు యెహోవా దేవుడేను సుమ్మా
హరిణమునడిగా, నాట్యమయూరమునడిగా
ఎవరిచ్చారమ్మ మీకు? ఇంత సౌందర్యములూరు చక్కదనాల సొగసులు?
నిన్ను-నన్ను సృజించిన- మహిమా ప్రభావములతో అలరారు ఆది దేవుడేహోవ సుమ్మా.
కొమ్మకొసనున్న జుంటితేనెపట్టునడిగా.
ఎక్కడివమ్మనీకు? ఇంత కమ్మదనాల తీయదనాలు?
నిన్ను-నన్ను సృజించిన- పరలోక జీవవృక్ష ఫలదాత యెహోవా దేవుడేనమ్మా.
గూడబాతు నడిగా గువ్వనడిగా.
ఎవరు నేర్పారమ్మ మీకు? ఈ బుడిబుడి నడకల వడివడి అడుగులు?
నిన్ను-నన్ను కంటిపాపలా కాపాడు కమనీయ సృష్టికర్త యెహోవా దేవుడేను సుమ్మా.
ఇంతరరుణీయత తన సృష్టికీయంగ
తన ఊపిరిఓసి, స్వరూపమిచ్చి మానవాళిని బ్రోచి
తన్ను అంగీకరించిన వారికి, నిశ్చయముగా-జీవకిరీటమొసగి
పసిడిసౌదాలనడుమ, ప్రభువే ప్రకాశించు దీపకాంతులనడుమ
స్థలమసిద్ధముచేయ వెడలె తండ్రి కడకు
ఇది ఎంత నమ్మదగిన సత్యవార్త!
లెమ్ము సోదరా లెమ్ము జాగుసేయకపరుగిడు
ప్రభునినమ్ము. ఆ ప్రభువేవచ్చువేళాయే అక్షయరూపమివ్వ!


**'క్రైస్తవనాడు' చందాదారులకు ఈ పుస్తకాలు 'ఉచితంగా' అందిస్తున్నాం. అందుక్కారణం.. గత పదేండ్లగా మీరంతా మమ్మల్నెంతో ప్రోత్సహించారు. మా కోసం మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నారు. అందువల్లే ఇప్పటివరకు 'క్రైస్తవనాడు'ల్లో ప్రచురించబడిన అనేక ఆర్టికల్స్‌ని పుస్తకరూపాన మీకందిస్తున్నాం.**

యేసుక్రీస్తు అందరికి ప్రభువు (అపొ.10:36)
క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU WhatsApp : 8333012184 9346960601 / 9490266640
ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER RNI APTEL / 2006 / 17980
వాక్యపు లోతుల విశ్లేషణలతో.. దుర్బోధలకు చెక్ చెప్పే సంచలనాల వేదికే.. 'క్రైస్తవనాడు సంచలనం -1'
'క్రైస్తవనాడు' లో ప్రచురింపబడి 'సంచలనం' సృష్టించిన అనేక ఆర్టికల్స్‌ను పాఠకుల కోరికపై ఇలా పుస్తకరూపాన వరుసగా అందించనున్నాం. - ఎడిటర్




దేవుని వాక్యమే సత్యము. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు 'దేవునికి స్తోత్రము'.
సంచలనం! 1
తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న బోధకుల రచనలతోబాటు హితోక్తులు, సత్యసంబంధ వివరణలు ఒకే వేదికగా ఈ పుస్తకంలో చదువగలరు. మీకు నచ్చితే.. ఈ పరిచర్య మరింత విస్తరించేట్లు ప్రార్థించాలని, అలాగే ఇతరులకు పరిచయం చేయాలని కోరుతున్నాం. - ఎడిటర్
ఉత్తరాలకు : 'క్రైస్తవనాడు' ఆదర్శనగర్ పోస్ట్, విశాఖపట్నం - 530 040.
christavanadu@gmail.com / y_kanakaraju@yahoo.co.in
ఈ పుస్తకం 'క్రైస్తవనాడు' చందాదారులకు ఉచితం!

లోపలి పేజీల్లో...
యేసుని నమ్ముటంటే.. మనస్సు మారుటే! 4 కానుక బహిరంగమే... రహస్యం కాదు!
పరిశుద్ధ స్థలం.. ప్రవేశార్హత?! 6
దేవునికి స్తోత్రము.. సహోదరులకైతే వందనాలు చెప్పాలి! 7 కులవ్యవస్థ
...బోధలకు కరవొచ్చింది! 8
సర్పము కడుపుతో నడుస్తుందా? 10
తమ కీర్తికై.. ప్రాకులాట! 11
చిక్కిపోయిన ఆవులు - పీలవెన్నులు 12 & 13
హత్యలు చేయకున్నా నరహంతకులం కాగలమా?! 14
15 యేసుక్రీస్తు దేవుడే
తండ్రియైన దేవుడు కుమారుడైన దేవుడు ఇద్దరూ ఒక్కరే అన్నది దుర్బోధ! 17
ఆదికాండంలో.. ఆరు రోజుల వివరణ తప్పుకాదు 21
అన్నీ దేవుడే చేస్తారా? ఎవరేమన్నా..మనం ఊరుకోవాల్సిందేనా? 23
24 పేజీలు
వెల ₹ : 30

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.
సమయము : సా॥ 5గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
అందరికి ఆహ్వానము



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్
వివరములకు : 040-27624030
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.


Years of Nursing Excellence 28 1988 2016 Lukes GOD'S OWN PEOPLE
St. Luke's Minority Educational Society
The Promised Land, Luke's Campus, Yendada, Visakhapatnam - 45
College : Plot #49, Daspalla Hills, Visakhapatnam - 3
Email ID: admin@stlukesindia.org, www.stlukesindia.org
Mobile: 9848199414, 9948341493 Tel: 0891-2565364

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము (కీర్తన 133:1)

'క్రైస్తవనాడు' ద్వారా జరుగుతున్న పరిచర్యల నిమిత్తం మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని మరోసారి కోరుతూ.. మీ కోసం మేమలానే ప్రార్థిస్తున్నామని తెలుపుతున్నాం.
- 'క్రైస్తవనాడు' కుటుంబాలు
తెలుగు రాష్ట్రాలు.

తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది 'క్రైస్తవనాడు' పాఠకుల నమ్మకం మరియు సలహాలవల్లే ఈ పుస్తకాలకు రూపకల్పన జరిగింది. దేవుని వాక్యం యెడల ఆసక్తిగలవారికి, బైబిలు విద్యార్థులకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయన్నది మా నమ్మకం. ఈ పుస్తకాలు కావల్సినవారు కనీసం 30 పుస్తకాలు ఆర్డరు ఇవ్వాల్సి ఉంటుందని తెలుపుతున్నాం. ఒక్కో పుస్తకం ధర కేవలం 30 రూపాయలు మాత్రమే.
అన్ని పేజీలు రంగుల్లో...

యేసుక్రీస్తు అందరికి ప్రభువు (అపొ.10:36)
క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU WhatsApp : 8333012184 9346960601 / 9490266640
ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER RNI APTEL / 2006 / 17980
దేవుని వాక్యమే సత్యము. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు 'దేవునికి స్తోత్రము'.
సంచలనం! 2
వాక్యపు లోతుల విశ్లేషణలతో.. దుర్బోధలకు చెక్ చెప్పే సంచలనాల వేదికే.. 'క్రైస్తవనాడు సంచలనం -2'
'క్రైస్తవనాడు' లో ప్రచురింపబడి 'సంచలనం' సృష్టించిన అనేక ఆర్టికల్స్‌ను పాఠకుల కోరికపై ఇలా పుస్తకరూపాన వరుసగా అందిస్తున్నాం. - ఎడిటర్




తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న బోధకుల రచనలతోబాటు హితోక్తులు, సత్యసంబంధ వివరణలు ఒకే వేదికగా ఈ పుస్తకంలో చదువగలరు. మీకు నచ్చితే.. ఈ పరిచర్య మరింత విస్తరించేట్లు ప్రార్థించాలని, అలాగే ఇతరులకు పరిచయం చేయాలని కోరుతున్నాం. - ఎడిటర్
ఉత్తరాలకు : 'క్రైస్తవనాడు' ఆదర్శనగర్ పోస్ట్, విశాఖపట్నం - 530 040.
christavanadu@gmail.com / y_kanakaraju@yahoo.co.in
ఈ పుస్తకం 'క్రైస్తవనాడు' చందాదారులకు ఉచితం!

లోపలి పేజీల్లో...
నాలెడ్జిల్లో రెండు రకాలు...! 4 మతాచారాలొద్దు!
దుర్బోధలొస్తున్నాయి! 5
6 కుటుంబ ప్రార్థనలో ఆశీర్వాదాలు
యేసుక్రీస్తు సిలువ సందేశ మర్మం 7
పిల్లలు పాపులు కారు 10
కీర్తి కాంక్షల నుండి నన్ను కాపాడు తండ్రీ
9 అతిపురాతన లిపి
శ్రమ, బాధల్లో ఓదార్పుకో సాక్ష్యం... 12
ఆశీర్వాదానికి ఆటంకాలు! 13
16 దేవుని ప్రేమ మనలో..?!
మీ సేవ?! 17 మంచిమనుగడకు మార్గము 18
19 ఏడ్చుచున్నావా!
21 మెల్కీసెదెకు ఎవరు?
దేవుని అద్భుత నిర్మాణం.. 22 మన శరీరమే!
ఈ లోకంలో ఒకరోజైనా జీవించుట దౌర్భాగ్యం..! ...భాగ్యం కూడాను!! 23
24 పేజీలు
వెల ₹ : 30

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం
ఆకాశ ధాన్యం
(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)




'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు, ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD పోస్టేజితో సహా కేవలం రూ.350/- మాత్రమే. కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి లేదా MO చేయండి
SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)
వివరాలకు : 09502828025
T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

బైబిల్ పై ప్రశ్నలు - జవాబులు 'క్రైస్తవనాడు సంచలనం-3' లో మీ ప్రశ్నలు పంపండి.. వాక్యానుసార జవాబులు 'క్రైస్తవనాడు' పేపర్లలో చదవండి.


మోసగాడైన యాకోబు ఇశ్రాయేలుగా మార్చబడ్డాడు. దేవునితో ఉన్నాడు. మన నాయకుల పేరట ఊళ్ళు, వీధులు, జిల్లాలు ఉండొచ్చు గాని ఇశ్రాయేలు అను దేశమే ఆయన పేరట ఉంది. దేవునితో ఉంటే కలిగే ఆశీర్వాదాలు అంత గొప్పగా ఉంటాయి
- బ్రదర్ రత్నకుమార్, గుంటూరు.

Dr.Anil Dev Dutt.V
MDS.Pedodontics
Iris International DENTAL CARE ISO Certified 9001 : 2008
Cell : 8121755558, 8121655558
Off. : 0891 - 6055777
E-mail : irisinternationaldentalcare@gmail.com
Near State Bank of India, Visakha Eye Hospital Road, Pedawaltair, Visakhapatnam.

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము (కీర్తన 133:1)




## న్యూమరాలజీకి (సంఖ్యాశాస్త్రం) ఆధ్యుడు యేసుక్రీస్తే : డా.కిరణ్ నెహ్రూ


పి.ఎస్.నెహ్రూ




డా.కిరణ్ నెహ్రూ

ఈ మధ్యకాలంలో న్యూమరాలజీ (సంఖ్యాసాస్త్రం) అంటూ పేర్లలో అక్షరాలు మారిస్తే బతుకులు మారతాయని చెప్పేవారు చాలామందే ఉన్నారు. వారిలో తండ్రీ కొడుకులైన పి.ఎస్.నెహ్రూ, డా.కిరణ్ నెహ్రూ లు టివి ఛానళ్లలో మాట్లాడుతూ ఈ సంఖ్యాశాస్త్రానికి ఆధ్యుడు యేసుక్రీస్తేనని చెబుతూ క్రైస్తవులను ఆకట్టుకొనే ప్రయత్నం చేయుట కనబడుతోంది. బైబిల్లో యేసుక్రీస్తు శిష్యుల పేర్లు మార్చారని, అబ్రహాము, శారాల పేర్లుకూడా మార్చారని చెబుతూ వారి వ్యాపారంలోకి యేసుక్రీస్తుని లాగుట శోచనీయం అంటున్నారు వాటిని చూసిన క్రైస్తవులు. ఈ శాస్త్రంపై హైందవుల విమర్శలే చాలా ఉన్నాయి. అలాగే ఈ శాస్త్రాలు చెప్పేవారిలోనే విభేదాలున్నాయి. అసలు ఈ శాస్త్రానికి, యేసుకి సంబంధమే లేదన్న వివరణ వారు మాట్లాడిన మాటలను బట్టే బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారు. దాన్నిబట్టి వీరు యేసుని వారి వ్యాపారానికి ఎలా వాడుకోజూస్తున్నారో తేటతెల్లం కాగలదు.

# దండుకోవడంలో రక్షణ టివి.. బిజీ బిజీ!

## ప్రచార బాధ్యతలు నెత్తికెత్తుకున్న జి.ప్రకాశ్ !!

### 'అసలైన ప్రశ్న.. సిసలైన జవాబు' అంటూ ప్రశ్నలకు తప్పుడు సమాధానాలిస్తున్న వైనం!!!


బ్రదర్ జక్కుల బెన్‌హర్


ప్రొఫె.జి.ప్రకాశ్

యెరూషలేము యాత్రంటూ తెలుగు రాష్ట్రాల పట్టణాల్లో ప్రముఖుల్ని బయల్దేరజేస్తున్నారని, వారి ద్వారా ఆ యా పట్టణాల్లో ఉన్న విశ్వాసుల్ని ప్రేరేపిస్తూ వారు కూడా బయల్దేరేట్లు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని రక్షణ టివి యాజమాన్యం గురించి వింటున్నాం. "యెరూషలేము యాత్ర ముసుగులో" అంటూ రక్షణ టివివారే గాక ఇంకా అనేకులు ఆ కోవకు చెందినవారిగా కనబడుతున్నారని, వారిని గురించి జాగ్రత్తపడాలని, రకరకాలుగా తెలుగు రాష్ట్రాల్లో సేవకులతోబాటు విశ్వాసులు చర్చించుకొనుట బహిరంగ రహస్యం. దీనిపై ఎవరెలా స్పందిస్తారో, రక్షణ టివివారు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

'క్రైస్తవులు - యెరూషలేము యాత్ర' అంటూ ఓ వివరణ 'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ వ్రాస్తే బాగుంటుందని, తద్వారా ఎన్నో విషయాలు అందరికీ తెలుస్తాయని నమ్ముతున్నాం. మా ఆసక్తిని బట్టి ఆ వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారని తెలిసి సంతోషిస్తున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!
అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# యేసును నమ్మండి - లోకాచారాలను కాదు

-బ్రదర్ వైకెయార్

### గర్విష్టులనైనను త్రోవ విడిచి అబద్ధములతట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టక యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు ★

లోకంలో మనం అనేకమంది గర్విష్టులను చూస్తుంటాం. అలాగే నిజదేవున్నెరిగిన తర్వాత కూడా కొందరు గర్విష్టులుగా మనకు అక్కడక్కడ కన్పడొచ్చు. దానిక్కారణం వారు దేవుని ప్రేమను ఎరుగకపోవుటయేనని గ్రహించుకోవాలి. ఎందుకంటే వారు దేన్ని బట్టి గర్విస్తుంటారో దాన్ని వారికి దేవుడే తన కృపచొప్పున ఇచ్చారన్నది మరచినవారు. ఆయా ఆధిక్యతలనుబట్టి గర్విస్తారేగాని వాటిని తమకు దేవుడెందుకు ఇచ్చారో గమనించుకోరు. నాశనానికి ముందు గర్వం నడుస్తుందన్న దేవుని వాక్యం అట్టి వారి యెడల తప్పక నెరవేర్తుంది. తద్వారా తర్వాతి దినాల్లో వారు అన్ని విధాలా లోకంలో నశించుట చూడగలం. లేఖనాలు బయల్పరచు సంగతులను బట్టి తమ జీవితాలను మలచుకొనువారందరు ధన్యులే!

పై వాక్యంలో చెప్పబడిన విధంగా గర్విష్టులు క్రైస్తవుల్లోవున్నా, ఇతరుల్లోనున్నా మనం వారిని లక్ష్యపెట్టక దేవునిలో మనం జీవించగలగాలి. వారి యొద్ద ఎదోఒకటి పొందొచ్చని భావిస్తూ వారి కనుసన్నలలో బ్రతుకుతూ వారినే లక్ష్యపెట్టువారు తమ జీవితాల్లో అన్నీ పోగొట్టుకొనుట ఖాయం. మనకేమి ఉన్నా, లేకున్నా దేవుడున్నాడని తెల్సుకున్నవారే ధన్యులు.

అట్టివారు మాత్రమే గర్విష్టులను లెక్కచేయరు. అలాగే క్రైస్తవుల్లో అనేకులు మార్గము విడిచి 'అబద్ధములను' ఆశ్రయిస్తుంటారు. అట్టివారిని లక్ష్యపెట్టక్కర్లే! అబద్ధములు అనగా... లోకాచారములు, వాటి మహిమలు, దైవ వ్యతిరేక కార్యములు మొదలగునవి. వాటిని చేస్తూ వాటి వలన ఆశీర్వదింపబడతామని గుడ్డిగా నమ్మేవారు ఈ మధ్య క్రైస్తవుల్లో ఎక్కువగుట కడుశోచనీయం.

> **క్రైస్తవుల్లో అనేకులు వాస్తులు, రత్నఉంగరాలు, పొడులతో కూడిన ఉంగరాలు, జాతకాలు, సమయాలు పాటిస్తున్నారు. తమ వాహనాలకు, ఇతరములైన వాటికి లక్కీనెంబర్లంటూ వేసుకొనుట కూడా చూస్తుంటాం. ఇవన్నీ దేవునిలో భ్రష్టత్వానికి చిహ్నాలు. అట్టి వాటిని అనుసరించేవారు క్రీస్తుని అనుసరించామని ఇతరులకు ఏలాగు చెప్పగలరన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న.**

క్రైస్తవుల్లో అనేకులు వాస్తులు, రత్నఉంగరాలు, పొడులతో కూడిన ఉంగరాలు, జాతకాలు, సమయాలు పాటిస్తున్నారు. తమ వాహనాలకు, ఇతరములైన వాటికి లక్కీనెంబర్లంటూ వేసుకొనుట కూడా చూస్తుంటాం. ఇవన్నీ దేవునిలో భ్రష్టత్వానికి చిహ్నాలు. అట్టి వాటిని అనుసరించేవారు క్రీస్తుని అనుసరించామని ఇతరులకు ఏలాగు చెప్పగలరన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న. అట్టి వారు దేవునిలో భ్రష్టులే. ఇది ఎందరో భక్తిపరులైన క్రైస్తవుల హృదయవేదన! వాక్యానుసారం దేవున్నెరిగిన వారు లోకాశలలో పడరు. లోకం వారి పాదాలచెంతకు వస్తుంది. ఎందుకంటే వారు తామెరిగిన దేవుని గూర్చి ఎరుగని ఇతరులకు ప్రకటిస్తుంటారు కాబట్టి. అట్టి వారిని గురించి సువార్త చేయుపాదములెంతో సుందరములైనవని దేవుడే తన గ్రంథంలో వ్రాయించారు. సువార్త చేస్తూ జీవించువారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారిని ఖాతరు చెయ్యరు. వారెంతసేపూ లక్ష్యపెట్టేది.... దేవుడప్పగించిన పని (సువార్త) అన్న 'గురి'నే! ఆ గురివైపుకే తమ బ్రతుకుకాలమంతా పరుగెడుతుంటారు. నడువరుసుమా! నడిచేవారు గురినెప్పుడు చేరుతారో చెప్పలేం. గురి యొద్దకు పరుగెట్టినవారే దేవునికిష్టులు, వారే వాక్యాన్ని తమ బ్రతుకుల్లో అన్వర్తించుకున్నవారు. అందుకే వారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టరు. అందుకు కారణం తాము వాక్యానుసార జీవితాన్ని కలిగియుండుటయే. ప్రియులారా మీరెలా ఉన్నారు? ఓ సారి పరీక్షించుకోండి!!

వాస్తులు పాటించుట, నవరత్న ఉంగరాలు ధరించుట, జ్యోతిష్యాలు, ముహూర్తాలు, పనికిమాలిన దర్శనాలు, వస్తువులకు, వాహనాలకు 7, 9 మొదలగు అంకెలను వాడుతూ వాటిని అదృష్టం తెచ్చేవాటిగా భ్రమించరాదు. వాటిని పాటించే క్రైస్తవులు క్రీస్తును ఇతరులకు ప్రకటించుట అసాధ్యం. ఎందుకనగా ఇతరులలో అనేకులు ఆయా నమ్మకాలు కలిగివున్నవారిగా ఉండుట మనం చూస్తున్నాం. ఆచారాలు పాటించే క్రైస్తవులు క్రీస్తును గూర్చి వారికి చెబితే వారెలా నమ్ముతారు? మీరు ఆయా ఆచారాలు పాటించుట వల్లే ఈ లోకంలో ధనవంతులుగా చలామణి అవుతున్నారే గాని క్రీస్తు వలన కాదు అని వారు వాదిస్తే ఏం చెబుతారు? కాబట్టి ఇకపైనైనా క్రీస్తును ప్రకటించువారుగా మాత్రమే ఉండాలని ఆశిస్తున్నాం. లేఖనాలకు భిన్నంగా ప్రవర్తిస్తూ దైవోగ్రత తెచ్చుకోకూడదని ఆయా ఆచారాలను పాటిస్తూ క్రైస్తవులు అనిపించుకుంటున్న వారికి తెలియజేస్తున్నా!

మనలో కూడా అట్టి ఆచారాలను పాటించువారు ఉంటారా అన్న అనుమానం పాఠకులలో కొందరికి ఉండొచ్చు. అట్టి వారు ఉన్నారని తెలియజేయుటకు ఆచారాలు పాటించువారి ఫోటోలతో సహా ప్రచురిస్తూ వివరిస్తాం. రాబోవు క్రైస్తవనాడు పేపర్లను మిస్‌కాకండి!

7 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 ఆగస్టు 2016

# అధికార దాహము



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**చా**లా మంది అధికారము కొరకైన దాహము; పదవుల కొరకైన వ్యామోహము, అన్నిటిమీద పెత్తనము కావాలనే కోరిక; గొప్పతనము, గుర్తింపు కావాలని వాటి కొరకు ప్రాకులాడు తుంటారు. అధికారము, గొప్పతనము హెచ్చు దేవుని వలననే కలుగుతాయి. అందుకే విశ్వాసి అధికార దాహము తొలగించుకోవాలి. మన జీవితముల ద్వారా దేవుని నామమునకు మహిమ కలగాలి. పౌలు భక్తుడు - నేనేమై యున్నానో అది దేవుని కృపయై యున్నాను అని అంటున్నాడు. ఈ రోజున నీకు మంచిపేరు, గొప్ప స్థానము కలిగియుంటే అది దేవుని మహా కృపద్వారా లభించిందని దేవుని మహిమపరచాలి. కొందరు ఎప్పుడూ ఆ గొప్ప వారిలాగా ఈ గొప్పవారిలాగా ఉండాలని ఆశిస్తారు. నీవు ఎవరిలాగానో ఉండాలని ఆశించకుండ దేవుడు నిన్ను ఏ స్థితిలో నుండి పిలిచాడో ఆ స్థితిలో ఉండి దేవుని చిత్తము నెరవేరుస్తున్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. అధికారము, ఘనత దేవుని వలననే కలుగుతుంది.

**"తూర్పునుండియైనను పడమటినుండియైనను అరణ్యమునుండియైనను హెచ్చుకలుగదు. దేవుడే తీర్పుతీర్చువాడు ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును."** -కీర్తనలు 75:6,7.

ప్రమోషన్, అధికారము, గొప్పతనమనేవి తూర్పు, పడమర, దక్షిణము నుండి రాదుగాని ఉత్తర దిక్కునుండి అంటే దేవుడుండే సభా ర్వతము నుండే నీకు హెచ్చుకలుగుతుందని కీర్తనకారుడు అంటున్నాడు.

**"యెహోవా నా హృదయము అహంకారము గలది కాదు నా కన్నులు మీదు చూచునవి కావు నాకు అందనివాటియందైనను గొప్పవాటియందైనను నేను అభ్యాసము చేసికొనుట లేదు. నేను నా ప్రాణమును నిమ్మళపరచుకొనియున్నాను. సముదాయించుకొని యున్నాను. చనుపాలు విడిచిన పిల్ల తన తల్లియొద్దనున్నట్లు చనుపాలు విడిచిన పిల్లయున్నట్లు నా ప్రాణము నా యొద్ద నున్నది. ఇశ్రాయేలూ, ఇది మొలుకొని నిత్యము యెహోవా మీదనే ఆశపెట్టుకొనుము."** -కీర్తన 131:1-3.

చంటిబిడ్డకు ఆకలివేసినప్పుడు ఏడుస్తుంది. వెంటనే తల్లి బిడ్డను ఒడిలోకి తీసికొని పాలు ఇవ్వగానే కడుపునిండా పాలు త్రాగి తల్లి ఒడిలో హాయిగా నిద్రిస్తుంఇ. అలాగే దేవుని బిడ్డలు నిశ్చలముగా ఉండాలి. నాకు అందనివాటియందు నేను అభాసము చేయకుండ నా ప్రాణము సముదాయించుకొని చనుపాలు విడిచిన బిడ్డ తల్లియొద్దనున్నట్లు నేను నిత్యము దేవుని మీద ఆశపెట్టుకొని నిమ్మళముగా ఉన్నానని కీర్తనకారుడు అంటున్నాడు. విశ్వాసులు అందని వాటికొరకు ఆశపడకుండ దేవుని మీద ఆధారపడి ఏ కలవరము లేకుండా నెమ్మదిగానున్నప్పుడు తగిన కాలములో ఆయన నిన్ను హెచ్చిస్తాడు. నీవు అధికారము కొరకు ప్రాకులాడినంత మాత్రమున అది నీ యొద్దకు రాదు నీ హృదయములో అహంభావము ఉండకూడదు. అధికార దాహముంటే తొలగించుకోవాలి.

**"ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి. హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి."**
- రోమా 12:16.

కొందరు ఎప్పుడు గొప్పవాటినే వెదకుతుంటారు గాని హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటి యందు ఆసక్తులైయుండుడని అపొ.పౌలు రోమీయులకు వ్రాస్తున్నాడు. కొందరు తామే గొప్పవారమనే గర్వముతో తమకంటే తక్కువ స్థితిలో ఉన్నవారితో మాట్లాడరు. అట్టివారితో కలువకుండ, సహవాసము చేయకుండ ఉంటారు. కాని పౌలు భక్తుడు - ఏడ్చువారితో ఏడువుడి; ఒకినితో ఒకడు మనస్సు కలిగి యుండమని ఉపదేశిస్తున్నాడు. యేసుప్రభువు - పరలోకములో తండ్రితోకూడ ఉండే ఆ గొప్ప భాగ్యమును విడిచిపెట్టి తన్ను తాను రిక్తునిగా చేసికొని శరీరధారిగా వచ్చి పాపులమైన మన రక్షణార్థము సిలువలో మరణించాడు. ఆయన మూడున్నర సంవత్సరాల పరిచర్యలో కుంటివారిని, గ్రుడ్డివారిని, కుష్టురోగులను స్వస్థపరచాడు. పరిసయ్యులు, యాజకుల వంటి గొప్పవారితో కాక దీనులతో సహవాసము చేశాడు. ప్రభువే మనకు మంచి మాదిరిగా ఉన్నాడు. ఆయన ఏనాడు గొప్పతనమును వెదకలేదు. మరణము పొందుంతగా అనగా సిలువ మరణము పొందునంతగా తన్నుతాను తగ్గించు కొన్నందున అన్ని నామముల కంటే పై నామము ఆయనకు అనుగ్రహింపబడింది. ప్రతి మోకాలు ఆయన నామములో వంగునట్లు ప్రతి నాలుక ఆయన నామము మహిమ పరచునట్లు తండ్రియైన దేవుడు యేసుప్రభువును హెచ్చించాడు (ఫిలిప్పీ 2:5-11). అందుకే క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు కలిగియుండాలి. అధికారము, గొప్పతనము కొరకు ఆరాటపడకుండ దేవుడు నిన్నే స్థితిలో ఉంచాడో ఆ స్థితిలో దేవుని మహిమపరుస్తు, దేవుని చిత్తము నెరవేర్చాలి. ఆయన బలిష్ఠమైన రెక్కల క్రింకు వచ్చి నిన్ను నీవు తగ్గించుకొన్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. నీవేమైయున్నావో ఆయనకు తెలుసు; నిన్నెందుకు పిలిచాడో అది ఏవునికి తెలుసు అందుకే దేవుని మీద ఆశపెట్టుకొని నెమ్మదిగా ఉండడము నేర్చుకోవాలి.

**కొండొక కోతి చెట్టు కొనకొమ్మ మీద నుండ
క్రింద గండ భేరుండ సింహ నికురంబులుండవే!!**

కొతి చెట్టుకొన కొమ్మ మీద కూర్చుంది. చెట్టు క్రింద ఏనుగు, సింహము, పులి వంటి జంతువులు కూర్చుని ఉన్నాయి. అన్నిటికంటే చిన్నదైన కోతి చెట్టుకొమ్మ మీద కూర్చున్నంత మాత్రమున, అది క్రిందనున్న ఏనుగు, సింహము వంటి జంతువుల కంటే గొప్పదని అర్థమా? క్రింద ఉన్నా పైన ఉన్నా దేని విలువ దానికుంటుంది. అందుకే విశ్వాసి ఎప్పుడు తాను ఇతరుల కంటె గొప్పవాడనని అనుకోకుండా దేవుడు నిన్నెక్కడ ఉంచాడో అక్కడ నిన్ను నీవు తగ్గించుకొని యుండాలి. తగిన కాలమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడనే విశ్వాసము గలిగి నిరీక్షించాలి.

నీవు ఎప్పుడూ అధికారము కావాలని, అందరికంటే నేనే గొప్పవాడిగా ఉండాలని ఆశించకూడదు. అది అపవాది లక్షణము. సాతానుడు అలాగే దేవునితో సమానునిగా ఎంచుకొని గర్వించి పడిపోయాడు. అధికార దాహము నీలో ఉంటే అది నీకు ముప్పు తెస్తుంది. నీ ఆత్మీయ జీవతమును పతనము చేస్తుందని గ్రహించి అధికార దాహము నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.

**"అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను - కొమ్ము ఎత్తకుడి, ఎత్తుగా కొమ్ము ఎత్తకుడి పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేనే ఆజ్ఞ ఇచ్చుచున్నాను."** - కీర్తనలు 75:4,5

క్రొవ్విన ఎద్దు ఏ విధముగా కొమ్ములు పైకెత్తి మెడచాచి. హూంకరిస్తు ప్రపంచమును అణచివేస్తానన్నట్లు పరుగుతీస్తుందో ఆలాగున అహంకారులై పొగరుపట్టిన మాటలు మాట్లాడవద్దని కీర్తనకారుడు భక్తిహీనులకు ఆజ్ఞాపిస్తున్నాడు. విశ్వాసి మాటలు ఎప్పుడూ మృదువుగా, కృపాసహితముగా ఉప్పువేసినట్లు రుచికరముగా ఉండాలి. పొగరుపట్టిన మాటలు గర్వపు మాటలు మాట్లాడితే దేవుడు నీ కొమ్ము విరిచేస్తాడు. అందుకే అణకువ కలిగి యుండాలి. అప్పుడు దేవుని దయచేత నీ కొమ్ము హెచ్చింపబడుతుంది. క్రొత్త తైలముచేత అంటబడతావు. నీ హృదయములో ఉన్న అహంకారము తొలగించుకోవాలి. దేవుడే ఒకరిని హెచ్చిస్తాడు, ఒకరిని తగ్గిస్తాడు. ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిలో ఉన్నాయనే జ్ఞానము కలిగియుండాలి.

**"ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా, ఆయన యొక చిన్నబిడ్డను తనయొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనేను. మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు."** - మత్తయి 18:1-4

పరలోక రాజ్యములో ఎవరు గొప్పవారని శిష్యులు యేసు ప్రభువును అడిగినప్పుడు - మీరు మార్పునొంది చంటిబిడ్డలవలె పవిత్రముగా ఉండి, మిమ్మును మీరు తగ్గించుకుంటే అట్టివారే పరలోకములో గొప్పవారని యేసుప్రభువు చెపుతాడు. గొప్పవాడుగా ఉండగోరువాడు అందరికి పరిచారము చేస్తు దాసుడిగా ఉండాలంటాడు. చంటిబిడ్డలు నిర్మలమైన మనస్సు కలిగియుంటారు. వారిలో ఈర్ష్య, అసూయ, దేవ్వషము, పగ అనేవి ఉండవు. అలాగే విశ్వాసి చంటిబిడ్డవలె నిర్మలమైన మనస్సాక్షి కలిగి తన్ను తాను తగ్గించుకొన్నప్పుడు దేవుడు హెచ్చిస్తాడు. అధికార దాహం, పెత్తనము కోరడము, గొప్పతనము ఆశిస్తు అందరూ తననే మెచ్చుకోవాలనుకొనే స్వభావము నీలోనుండి పూర్తిగా తొలగించుకోవాలి. అట్టి ఆలోచనలు యేసు నామములో బంధించాలి.

అధికార దాహమున్న చోట మత్సరము, వివాదము ప్రతి నీచకార్యముంటుంది. అందుకే సంఘములలో గొడవలు, కుటుంబములో గొడవలు. నేనే అందరి కన్నా గొప్పవాడిని అనే భావము ఉండకూడదు. సిలువలో వ్రేలాడుతున్న యేసుప్రభువును నిదానించి చూడు ఆయన తగ్గింపు, సమర్పణ, త్యాగము, విధేయతతో తండ్రియైన దేవుని చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చాడు. విశ్వాసులు ఇవన్నీ నేర్చుకోవాలి. అధికారము ఐశ్వర్యము వెంట పరుగెత్తకు. తృణప్రాయమై నశించువాటి యందు దృష్టి నిలుపక నిత్య జీవమునకు వారసుడవటానికి, భళా నమ్మకమైన మంచి దాసుడా అని ప్రభువు ప్రశంసించాలని ప్రయాసపడాలి. ప్రభువు మెచ్చుకొనువాడు ధన్యుడు.

కుటుంబములో భార్యా భర్తలు నీవెంత, నేనెంత అంటే ఆ కాపురము నిలువదు. కుటుంబము నిలబడాలంటే ఒకరిని నొకరు గౌరవిస్తూ, క్షమిస్తూ, ప్రేమిస్తూ త్యాగము వహించుచు తగ్గించుకోవాలి. యేసు ప్రభువు యొక్క స్వభావము కలిగియుండాలి. గొప్పవాటిని వెదికినంత మాత్రమున గొప్ప వాడవు కావు గాని నిన్ను నీవు తగ్గించుకొని యున్నప్పుడే గొప్పవాడవు అవుతావు. ప్రభువు శిష్యులతో - మనుష్య కుమారుడు పరిచర్య చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము పెట్టుటకు వచ్చానని చెపుతాడు. ఆయన మూడున్నర సంవత్సరాలు శిష్యులతో ఉన్నప్పుడు వారు ఏ విధముగా జీవించాలో వారికి అనేక ఉపమానములతో విశదముగా బోధించాడు.

**"పిలువబడినవారు భోజనపంక్తిని అగ్రపీఠములు ఏర్పరచుకొనుట చూచి ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను - నిన్నెవరైనను పెండ్లివిందుకు పిలిచినప్పుడు అగ్రపీఠము మీద కూర్చుండవద్దు; ఒకవేళ నీకంటె ఘనుడు అతనిచేత పిలువబడగా నిన్నును అతనిని పిలిచినవాడు వచ్చి - ఇతనికి చోటిమ్మని నీతో చెప్పును, అప్పుడు నీవు సిగ్గుపడి కడపటి చోటున కూర్చుండ సాగుదువు. అయితే నీవు పిలువబడినప్పుడు, నిన్ను పిలిచినవాడు వచ్చి - స్నేహితుడా, పైచోటికి పొమ్మని నీతో చెప్పులాగున నీవు పోయి కడపటి చోటున కూర్చుండుము; అప్పుడు నీతో కూడ కూర్చుండువారందరి యెదల నీకు ఘనత కలుగును. తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింప బడునని చెప్పెను."** - లూకా 14:7-11

విందులలో ఎలా ప్రవర్తించాలో కూడ శిష్యులకు ఉపదేశించాడు. నిన్ను నీవు గొప్పగా యెంచుకొని అగ్రపీఠములు కోరుకోవద్దు. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును; తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని బోధిస్తున్నాడు. గొప్ప స్థానము కోరడము, అందరూ నిన్ను గుర్తించాలని అనుకోవడము మానుకోవాలి.

**"సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీచేయుచు, తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతి పరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరు - దేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి."**
- అపొ.కార్య. 8:9,10

గారడీ సీమోను తానే గొప్పవాడనని చెప్పుకుంటున్నాడు. ఇతరులు నీ గొప్పతనము తెలుసుకొని గొప్పవాడవని చెప్పాలి గాని సొంతగా నిన్ను నీవు గొప్ప చేసికోకూడదు. గారడీవాడైన సీమోను దేవుని యొక్క మహాశక్తి అని ప్రజలనుకుంటున్నారు. ఫిలిప్పు భక్తుడు దేవుని రాజ్యమును గూర్చి, యేసు నామమును గూర్చి, రక్షణ సువార్తను బోధించగానే అనేకులు వాక్యమునంగీకరించి బాప్తిస్మము పొందారు. అపొస్తలులైన పేతురు, యోహాను భక్తులు వారిమీద చేతులుంచి ప్రార్థించినప్పుడు పరిశుద్ధాత్మను పొందారు. అనేకమైన సూచక క్రియలు మహత్కార్యములు యేసునామములో జరిగించడము చూచిన గారడీ సీమోను ఈ వ్యాపారమేదో బాగుంది, ఈ పరిశుద్ధాత్మ శక్తి నాకు కావాలి అని అపొస్తలుల పాదముల యొద్ద వెండి బంగారమును పెట్టి నేను కూడ ఈ పరిశుద్ధాత్మను పొందునట్లు నా కొరకు ప్రార్థన చేయుమని పేతురు యోహానులను అడుగుతాడు. వాని హృదయములో ఉన్న దురుద్దేశమును పేతురు గ్రహించి - నీ హృదయము దేవుని యెదుట సరిగా లేనందున పరిశుద్ధాత్మలో నీకు పాలుపంపులు లేవు కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు పొంది ప్రభువును వేడుకొనుమని గద్దిస్తాడు.

**"అందుకు పేతురు - నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించుకొందునని తలంచు కొనినందున నీ వెండి నీతోకూడ నశించునుగాక. నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు నొంది ప్రభువును వేడుకొనుము;"** - అపొ.కా. 8:20-22

గారడీ సీమోను డబ్బుతో పరిశుద్ధాత్మను పొంది ప్రజలందరిలో గొప్పవాడిగా గుర్తింపు పొందుతూ డబ్బు సంపాదించాలనుకొన్నాడు. కాని హృదయములను పరిశోధించే దేవుడు పేతురులోనున్నాడు గనుక అతని ఉద్దేశములు సరిగా లేవని గద్దిస్తాడు. దైవకార్యములు చేయాలంటే నీ ఉద్దేశములు దేవుని ఎదుట సరిగ్గా ఉండాలి. అప్పుడే దేవుని కార్యములో నీకు పాలు ఉంటుంది. విశ్వాసి ఎప్పుడూ నిర్మలమైన మనస్సాక్షి కలిగి ప్రోక్షింపబడిన హృదయము గలిగి యుండాలి. పరిశుద్ధాత్మశక్తి పొంది నశించిపోతున్న ఆత్మలను రక్షించాలి. దేవుని నామము నీ ద్వారా మహిమ పరచబడాలి. పాపులను పరిశుద్ధ మార్గములోకి నడిపించాలి. అంతేగాని నీవేదో గుర్తింపు

## ప్రవచనమా?లేక జ్యోతిష్యమా?

**ఖమ్మం జిల్లాకు చెందిన ప్రాఫిట్ ఈ.రవి ఈమధ్యే ఓ టివి ఛానల్లో మాట్లాడుతూ ఓ విమానం (ఫ్లైట్) సముద్రంలో పడుతుందన్నారట! ఆ ఫ్లైట్‌లో పెద్దపెద్దలుంటారట. అది సెప్టెంబర్ నెలలో జరుగుతుందట. ఇది ఎంతవరకు సబబు అని 'క్రైస్తవనాడు'ను కొందరు సంప్రదించారు. ప్రాఫిట్ రవి చెప్తున్నది ప్రవచనమా? లేక జ్యోతిష్యమా? అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. దీనికి ప్రాఫిట్ రవి సమాధానమేం చెబుతారో? ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!**


# వధువు కావలెను

ఆస్ట్రేలియాలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న, విజయనగరం జిల్లా ఎస్.కోటలో సొంతిళ్లు గల 28 సం॥ల వయస్సుగల యువకునికి బ్రాహ్మణ కన్వర్టెడ్ వధువు కావలెను.
సంప్రదించండి : పాస్టర్ శామ్యూల్‌జాన్, బేతేల్ అసెంబ్లీ చర్చ్,
పోతినమల్లయ్యపాలెం, విశాఖపట్నం.




## మంత్ర తంత్ర గారఢీ విద్యలతో క్రైస్తవలోకాన్ని భ్రమపరుస్తూ ధన సంపాదనే ధ్యేయంగా... దుర్భోధలతో విశ్వాసుల్ని గలిబిలికి లోనుగావిస్తున్న మోసగాళ్లు!

**విశ్వాసులు వాస్తులు, అదృష్టానికి అంకెలు.. సంఖ్యలు, రంగురాళ్లున్న ఉంగరాలు అంటుంటే... అవేమీ మనకు అక్కర్లేదు.. క్రీస్తుంటే చాలు. దేవుడే మనకన్నీ సమకూర్చగల సమర్థుడని కచ్చితంగా చెప్పలేని బోధకులు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగానే కనబడుతున్నారు. వారి దృష్టి అంతా విశ్వాసుల సొమ్ములతో స్థలాలు కొనుట, బిల్డింగులు కట్టుట, ఖరీదైన వాహనాలు, వస్తువులు కొనుటయందే ఉంటుందన్నది వారి జీవన శైలి చూస్తే ఇట్టే తెలిసిపోతుందెవరికైనా!**

విశ్వాసులూ! జర జాగ్రత్త! మీ సొమ్ములతో వారు ఎకరాలకు ఎకరాలు స్థలాలు, పొలాలు, విలాసవంతమైన వాస్తు వాహనాదులు కొంటుంటారు. కావాలంటే ఇప్పటినుంచైనా అటువంటి బోధకుల తీరుతెన్నులు గమనించండి. మేం చెప్పేది ఎంత నిజమో మీకిట్టే తెలిసిపోతుంది. వారిని గురించి మాకు తెలిపితే మేం కూడా అట్టివారిని సమాజానికి తేటతెల్లం చేస్తాం. ఇప్పటికెందరో అట్టివారిని గురించి తెలిపాం. దేవుని మాటల్ని వీళ్లెంతగా అపార్థం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారో ఆ రాతలవల్ల సుళువుగానే మరనేకులకు తెలుస్తుంది. విశ్వాసులూ..! దేవున్నే నమ్మండి. వ్యక్తుల్ని, వారి హంగూ ఆర్భాటాల్ని చూసి మోసపోకండి. యేసుగాని, ఆయన శిష్యులుగాని వీళ్లలా జీవించలేదు.. మోసకరమైన బోధలతో ఎవర్నీ బోల్తాకొట్టించలేదు. తమ కోసం.. తమ వారికోసం ఆస్తులు కూర్చుకోలేదు.. విలాసాలు వెలగబెట్టలేదు. తమ స్వకీర్తికై ప్రాకులాడనూలేదు. అవునో కాదో ఆలోచించండి.. జాగ్రత్తపడండి.

– బ్రదర్ వైకెయార్.

## 'క్రైస్తవనాడు' రాతలపై...
# ఎట్టకేలకు ఓఫీర్ స్పందన! గుండాబత్తిని డిబేట్!!


అపొ.రంజీత్ ఓఫీర్


బ్రదర్ షఫీ

'క్రైస్తవనాడు' పేపర్లో వాస్తున్న రాతలపై అపొ.రంజిత్ ఓఫీర్ స్పందించారు. గుండాబత్తిని డిబేట్ జరిపారు. ఓఫీర్, గుండాబత్తిని రాసిన పుస్తకాలపై, బోధలపై పుట్టా సురేంద్రబాబు, బ్రదర్ షఫీ చేసిన విమర్శలు మే నెల 'క్రైస్తవనాడు 1-15' లో ప్రచురించబడ్డాయి. దానికి ఓఫీర్ ఓ టివి చానల్లో వివరణ ఇచ్చారు. ఆ వివరణలోను ఆయన సరైన విధంగా విమర్శకులకు జవాబివ్వలేక పోయారని దాన్ని చూసిన వారంటున్నారు. దాన్ని 'క్రైస్తవనాడు' పరిశీలించింది. 'క్రైస్తవనాడు' ఒకింత వ్యతిరేకంగానే ఉన్నదన్న భావనను అందు వ్యక్తపరచారు ఓఫీర్. 'క్రైస్తవనాడు' ఇలాంటి సందర్భాల్లో వ్యక్తులకు వ్యతిరేకంగా ప్రచురణలు చేయదు. వారి బోధలను, తద్వారా ఉత్పన్నమయ్యే పరిణామాలను, దానికి క్రైస్తవ బోధకులు స్పందించే విధానాలను పరిశీలిస్తుంది. ఆ యా వాదనలు క్రీస్తుకు మహిమకరంగా ఉన్నవా లేక యేసే నాడు చెప్పినట్లు ఆయన నామానికి అవమానం తెస్తున్నాయా అన్నది మరి జాగ్రత్తగా పరీక్షిస్తుంది.

### గుండాబత్తిని డిబేట్

ఈమధ్యే విశాఖలో గుండాబత్తిని దేవదానంతో ఆయన రాసిన పుస్తకంపై చర్చ చేసేందుకు పుట్టా సురేంద్రబాబుకు సంబంధించిన హైందవ సోదరులు వచ్చారు. దానిని గుండాబత్తినే ఏర్పాటు చేసారంటున్నారు. తాను రాసిన 'వేదాలలో యేసు ప్రభువు దర్శనం' పుస్తకంపై ప్రశ్నించేందుకు వారికి గుండాబత్తినే అవకాశమిచ్చారు. ఆ వీడియోలు 'క్రైస్తవ నాడు'కు చేరాయి. వారు అడిగిన వాటికి గుండాబత్తిని సరైన సమాధానం ఇవ్వలేక తడబడ్డారనేది ఆ వీడియోలో స్పష్టంగా చూడొచ్చు అంటున్నారు ఆ చర్చను చూసినవారు.


గుండాబత్తిని దేవదానం

**పై రెండు అంశాలకూ సంబంధించిన సంపూర్ణ వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులకు అందిస్తాం. – బ్రదర్ వైకెయార్**

**తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!**
**– బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా... తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.**

# బోధకుల జిలుగు వెలుగుల బట్టలు!

బోధకుల్లారా! ప్రజలకు కనబడాల్సినవి మీరు ధరించే చిత్ర విచిత్ర ఖరీదైన బట్టలా? లేక ఆత్మలను బలపరిచి బతుకులను మార్చే దేవుని మాటలా? దీనికి ఎందరు బోధకులు సంతోషంగా జవాబు ఇవ్వగలరు?

జిలుగులు వెదజల్లే బట్టలే మీకు గొప్పేమో! మన ఆహార్యం, వస్త్రధారణ సాధారణంగానే ఉన్నా.. మనం చెప్పే దేవుని మాటల సారాంశమే అందరికీ మేలు చేస్తాయన్నది మరచారా? ఏమీ లేని నాడు దేవుని వల్లే ఎదిగి.. ఎదిగిన తర్వాత గొప్పజేస్తాయన్న భ్రమతో వస్త్రధారణలు తదితరాలపై మోజు పెంచుకొంటున్న వారిది ఎట్టి స్వభావమో నేనీనాడు మళ్లీ ప్రత్యేకించి చెప్పాల్సి రావడం చాలా బాధాకరం. విశ్వాసులకు, బోధలు వింటున్న ఇతరులకు 'మాదిరి'గా మనముండాలని ఆశిస్తూ... – **ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

**అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్**
**బ్రదర్ వైకెయార్ లేఖనానుసార వివరణ రాబోవు 'క్రైస్తవనాడు' ల్లో**

### తమదంటూ సొంత సంపాదన లేకుండా కేవలం ఇతరుల సొమ్ముల పైనే ఆధారపడి...
# అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి అడుక్కొనేవారు 'వీరముష్టోళ్లు'!

**■ అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి విదేశీ, స్వదేశీ దాతల్ని అడుక్కొనేవారు, అలా అడుక్కుని ఆ సొమ్ములతో పబ్బం గడుపుకునేవారు క్రైస్తవులు కారు.. కాలేరు.**

సొంతంగా ఆదాయం లేనోళ్లు 'అనాథ ఆశ్రమాలను' నడుపుట ఎందుకు? కేవలం వారు బ్రతికేందుకేనా?!

ఎల్లవేళలా ఇతరుల్ని 'అడుక్కొని' అనాథలంటూ పిల్లల్ని చేరదీసి పెంచమని బైబిల్లో దేవుడు వ్రాయించారా? దేవుడు అలా చెప్పలేదు. అలా చేసేవారు బైబిల్లోగల దేవుని ఉద్దేశం అర్థంగాని వారే. ఆశ్రమాల పేరట మోసాలు చేస్తూ.. వారు, వారి కుటుంబీకులు విలాసంగా బ్రతికేస్తుంటారు.

అనాథలంటూ చూపించే పిల్లల ఫోటోల్లో వారి పిల్లల ఫోటోలు ఉండవేం? వారికెట్టి ఆదాయం లేనప్పుడు.. పిల్లల పేరట దండుకొనే సొమ్ములు తింటున్నప్పుడు వారి ఫోటోలు, వారి పిల్లల ఫోటోలు వేసుకోవాలా వద్దా?! ఆలోచించాలి! అనాథలంటూ చిన్నపిలల్ల ఫోటోలు చూపి దండుకుంటూ తాము బ్రదుకుట దౌర్భాగ్యంగాదా?! అలా బ్రతుకుటను బైబిలు ఒప్పదు. అటువంటి వారి విషయంలో జరజాగ్రత్త సుమా! అటువంటి వారిని, వారి క్రియల్ని చూచి అసహ్యించుకుంటూ వారిని చట్టానికి పట్టి అప్పగించండంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. దీనిపై మరింత వివరణ అవసరమంటే 'క్రైస్తవనాడు'కు వ్రాయండి.


CHRISTAVA NESTAM.COM
Search, associate and strengthen

కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్
సెల్ : 7075000019



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.